


**అన్నపూర్ణ క్యాంటీన్...**
**బిఆర్ఎస్ పథకమా ?**

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -103 శనివారం 28 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

**- జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,జూన్27(జర్నలిస్ట్ వార్త): :** మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ

మిగతావి 2లో



# 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

☛అహ్మదాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ ☛వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ,,జూన్27(జర్నలిస్ట్ వార్త): :**ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపి కైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు

మిగతావి 2లో

# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి
- ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు
- ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని వెల్లడి




**సిద్దిపేట జూన్27(జర్నలిస్ట్ వార్త):** హుస్నాబా ద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహాకారం అందించా లని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజ నీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు

మిగతావి 2లో



# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

**- మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క**

**హైదరాబాద్,జూన్27(జర్నలిస్ట్ వార్త): :** ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో

మిగతావి 2లో

# నిన్న జూరాల..నేడు మంజీర

- సర్కార్ అసమర్థతకు నిదర్శనం
- మాజీ మంత్రి కెటిఆర్ విమర్శలు




**హైదరాబాద్,జూన్27(జర్నలిస్ట్ వార్త):** :జంట నగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారే జీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకాని తనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజె క్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను

మిగతావి 2లో



# అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

**- క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం**

**హైదరాబాద్,జూన్27(జర్నలిస్ట్ వార్త): :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు.

# రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

☛ఆర్ఎస్ఎస్ నేత వ్యాఖ్యలతో ముసుగు తొలగిందన్న రాహుల్



**న్యూఢిల్లీ,జూన్27(జర్నలిస్ట్ వార్త): :** రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను తీసేయాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ హోసబాలే చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి కారణమయ్యాయి. బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ ఈ పదాలను కొనసాగించడంపై చర్చకు పిలుపునిచ్చిన తర్వాత ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్లీ తొలగిపోయింది.' అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'రాజ్యాంగం వారికి కోపం తెప్పిస్తుంది ఎందుకంటే అది సమానత్వం, లౌకికవాదం మరియు న్యాయం గురించి మాట్లాడుతుంది. రాజ్యాంగాన్ని కోరుకోవడం లేదు? వారికి మనుస్మృతి కావాలి.' అని ట్వీట్ చేశారు. 'వారు అణగారిన మరియు పేదల హక్కులను తొలగించి వారిని మళ్ళీ బానిసలుగా చేసుకోవడమే లక్ష్యంగా

మిగతావి 2లో

# మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

- సంస్థాగత ఎన్నికల నిర్వహణ బాధ్యతలు



**న్యూఢిల్లీ,జూన్27(జర్నలిస్ట్ వార్త): :** మూడు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షణకు రాష్ట్ర ఎన్నికల అధికారులను బీజేపీ శుక్రవారంనాడు నియమించింది. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఈ నియామకాలు జరిపింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు మహారాష్ట్రకు, హర్ష్ మల్హోత్రా ఉత్తరాఖండ్‌కు, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ పశ్చిమబెంగాల్‌కు రాష్ట్ర ఎన్నికల అధికారులుగా నియమితు లయ్యారు. మూడు రాష్ట్రాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ మండలి సభ్యుల ఎన్నికలకు కేంద్రం తరపు ఇన్‌చార్జులుగా వీరు వ్యవహరిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

మిగతావి 2లో

## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

## ఐపిఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

## ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వాంగ్మూలం రికార్డు

# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 'రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడి పండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ.82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేశాం. రూ.77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా 11.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ 1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు జరుగుతున్నాయి. నన్ను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా. హుస్నాబాద్‌ని అభివృద్ధి అన్నిరంగాల్లో ముందుంచుతా. ఇక్కడికి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పంట పెట్టుబడి సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్ ,రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 250 పడకల ఆస్పత్రి, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామని అన్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వస్తే గౌరవెల్లి ప్రాజెక్ట్ వస్తుందని హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని ఆనాడే పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తుచేశారు. రూ.77 కోట్లతో హుస్నాబాద్ నుంచి సుందరగిరి వరకు ఫేజ్-2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. 'సుందరగిరి నుంచి కొత్తపల్లి వరకు రూ.80 కోట్లతో నాలుగు వరుసల రహదారి వారం రోజుల్లో మంజూరు అవుతుంది.. దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం. ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మొదటి తేదీన జీతాలు ఇస్తున్నాం. రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం. గత కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. ఒక్క ప్రాజెక్ట్ నిర్మించలేదు. గత ప్రభుత్వం పదేళ్లలో గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు. దాదాపు 15 కిలోమీటర్లు ర్యాలీ చేసిన మీకు ధన్యవాదాలు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడం.. ఫారెస్ట్ అనుమతులు అయిపోయాయి... కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయి. బండి సంజయ్ హుస్నాబాద్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకాలేకపోతున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ సహకరిస్తారని ఆశిస్తున్నాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. హుస్నాబాద్‌ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి అండగా ఉంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తమ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని అన్నారు. రహదారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ లాంటివి ,ఇందిరమ్మ ఇళ్లు , ఎన్నికల కోసం బీఆర్ఎస్ హయాంలో వదిలేసిన ప్రతి పనిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ప్రాజెక్టులు ఉన్న జిల్లా ఇక్కడికి ఇన్‌చార్జి మంత్రిగా వచ్చానని తెలిపారు. తమ ప్రభుత్వానికి ఇబ్బంది అయిన నిన్నటి వరకు రూ.40 వేల కోట్లు రైతులకు ఇచ్చామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 'వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేశాం. అధికారం కోల్పోయిన వారు మమ్మల్ని విమర్శిస్తే అర్థం లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతున్నాం. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం. ఎకరాకు లక్ష రూపాయల దిగుబడి వచ్చే పంట ఆయిల్ ఫామ్. కోతులకు వర్షాలకు నష్టం జరిగే పంట కాదు. తెలంగాణ భూములు ఎడారి భూములు కాదు అన్ని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి. ఆయిల్ ఫామ్ ఎకరాకు రూ.50 వేలు అంతర పంటలకు డబ్బులు ఇస్తున్నాం.ఆయిల్ ఫామ్‌కి దిగుబడి వచ్చేలా చేస్తాం. హార్టికల్చర్ పంటలు పండించండి.. మా ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది. పొన్నం ప్రభాకర్ అందరిని శాసించే మంత్రి. పొన్నంకు కేంద్ర పెద్దలతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. హాస్పిటల్, ఇంజనీరింగ్ కాలేజ్, గౌరవెల్లి ప్రాజెక్టులు మాత్రమే కాదు. ఇక్కడి ప్రజలు అడిగిన పనులు మూడేళ్లలో పూర్తి చేస్తాం. మంత్రి పొన్నం బడుగు వర్గాలకు ఆదర్శంగా ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

## నిన్న జూరాల..నేడు మంజీర

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, అప్రాన్ కొట్టుకుపోవడం, స్పెల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎన్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎస్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎస్డీఎస్ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్-బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెళ్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.



## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

**● ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు**

**హైదరాబాద్,జూన్27(జర్నలిస్ట్ వార్త): :** తెలంగాణ హైకోర్టు ంచలన నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ ఐఏఎంసీకు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది. హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లో నే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నా యన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

**● ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వాంగ్మూలం రికార్డు**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్27:**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇటీవల హైదరాబాద్ కు వచ్చి సిటి విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఇప్పటికే మూడు నాలుగు సార్లు ప్రభాకర్ రావును విచారించిన సిట్ అధికారులు.. తర్వాత ఫోన్ ట్యాపింగ్ బాధితుల వాగ్మూలం రికార్డు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తదితర నాయకుల స్టేట్ మెంట్ రికార్డు చేసిన సిట్.. తాజాగా చేవెళ్ల బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారు. దాదాపు గంటన్నరకు పైగా విశ్వేశ్వర్ రెడ్డి స్టేట్‌మెంట్ ను అధికారులు రికార్డు చేశారు. రాష్ట్రంలో మునుగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాప్ అయినట్టు సిట్ అధికారులకు ఆయన చూపించారు. ఈటల రాజేందర్‌కు డబ్బులు ఇచ్చినట్టు తనపై నిందలు మోపారని.. తనతో పాటు తన భార్య సంగీత ఫోన్ సైతం ట్యాప్ చేశారని సిట్ కు తెలిపారు. ఫిర్యాదు చేస్తే తిరిగి తనపైనే నాన్‌బెయిలబుల్ కేసు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.

## సమస్యలపై స్పందించకుంటే 30న ధర్నా

**● జూడాల ప్రకటన**

**హైదరాబాద్,జూన్27(జర్నలిస్ట్ వార్త): :** తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించకపోవడంతో ఈ నెల 30 నుంచి ధర్నా చేపట్టనున్నట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం టీ జూడాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ న్యూటన్ ఓ ప్రకటన విడుదల చేశారు. స్టైఫండ్ చెల్లింపులో జాప్యం, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, బోధనా సిబ్బంది కొరత, స్కాలర్‌షిప్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో ఆలస్యంపై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రం అందజేసిన ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 30 నుంచి చేపట్టిన ధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా జూడాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

(మొదటి పేజీ తరువాయి)

హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

## రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకున్నారు. రాజ్యాంగం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి లాక్కోవడం వారి నిజమైన ఎజెండా. ఆర్ఎస్ఎస్ ఇలాంటి కలలు కనడం మానేయాలి. మేము వారిని ఎప్పటికీ విజయవంతం కానివ్వము' అని అన్నారు. 1976లో రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'సెక్యులర్', 'సోషలిస్ట్' అనే పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే డిమాండ్ చేశారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమ్జ్గ÷న్సీ గురించి ఆయన విమర్శలు చేశారు.

## అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

(మొదటి పేజీ తరువాయి)

స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సి ఉండటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ఆయా రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది. 37 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు జరగాల్సి ఉండగా, జాతీయ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియకు కనీసం 19 చోట్ల ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుంది. ఇంతవరకూ 14 చోట్ల పార్టీ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. బీజేపీ కీలక రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లోనూ పార్టీ సంస్థాగత ఎన్నికలు ఇంకా పూర్తికాలేదు. ఈ రాష్ట్రాలకు జనవరిలోనే రాష్ట్ర ఎన్నికల అధికారులను పార్టీ నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడి పదవీకాలం మూడేళ్ల పాటు ఉంటుంది. 2020 జనవరిలో జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడి పగ్గాలు చేపట్టారు. అయితే 2024లో లోక్‌సభ ఎన్నికల కారణంగా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. కొత్త అధ్యక్షుడి నియామకం జరిగేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

## బాధిత కుటుంబాలకు
# అండగా ఉంటా
### -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి/జూన్27(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కోలన్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట నర్సింగం,పాక్స్ డైరెక్టర్ తోట యోగనందం తోట రాధమ్మ, కొండూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామరాపు సామేలు,రామరాపు రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా మృతుల చిత్రపటాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళ్లు అర్పించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం కొండూరు బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ల్యాదేళ్ల ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స తీసుకోని, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ప్రశాంత్ ను ఇంటి వద్ద పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలను అని విధాలా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి,ఐత రాంచందర్,కుందూరు యాదగిరి రెడ్డి, దేశబోయిన సుధాకర్,సంకినేని ఎల్లాస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామం కి
# మంచినీరు కావాలి



**తల్లాడ/జూన్27(జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండలం బాలపేట గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ లో బోర్ నుంచి శిలుము చెడు వాసనతో కూడిన నీరు బుజరూ వస్తుంది సెక్రెటరీ పలుమార్లు అడగగా పట్టించుకోవడం లేదు ఉన్నత అధికారులు దృష్టి సాధించి గ్రామస్తులు మంచినీరు అందించే విధంగా చూడాలని సుమారు బోరు నీరు 250 మందికి ఒకటే బోర్ ఉండగా నీరు తాగటం వల్ల , వాంతులు విరేచనాలు నులిపురుగులు కడుపులో నొప్పి ఇబ్బందులు పడుతున్నారు సెక్రెటరీ పట్టించుకోవటం లేదని గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు

## నేడు వర్ధన్నపేట నియోజకవర్గ
# విస్తృత స్థాయి సమావేశం
### - ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు.



**పర్వతగిరి/జూన్27(జర్నలిస్ట్ వార్త):**పర్వతగిరి మండల కేంద్రంలో ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శుక్రవారం పత్రిక ప్రకటనలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన వర్దన్నపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం వేదిక నాని గార్డెన్స్ ( ఉర్సు గుట్ట దగ్గర )సమయం ఉదయం 10గంటలకు జరుగును. పర్వతగిరిమండలంలోని అన్ని గ్రామాలలోని బి. ఆర్. ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజి సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, రైతు సంఘ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ సైనికులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందింగా విజ్ఞప్తి చేసారు.

# పాకాల వాగు పై బ్రిడ్జి
## నిర్మాణ పనులు ప్రారంభించినదొంతి
### నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిలో కీలకపాత్ర కాంగ్రెస్ దే ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట/జూన్27 (జర్నలిస్ట్ వార్త):**చెన్నారావు పేట మండలంలో 18.40 లక్షల రూపాయల తో పాకాల వాగు పైన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ మొగ్దుంపురం నుండి గూడూరు వరకు 18 చెక్ డ్యాములు 18 బ్రిడ్జీలు హైడ్రాలిక్ సిస్టం తో నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు.పాకాల వాగు పైన పాకాల వాగు పైన లిఫ్ట్ ఇరిగేషన్ ని నిర్మాణం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని దొంతి ప్రశ్నించారు . 10 ఏళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో దొంగ హామీలు ఇచ్చి మాట మార్చిన ఘనత వారిదే.. మాజీ ఎమ్మెల్యే మీటింగ్ లు పెట్టి తుపాకీ రాముడు మాటలు మాట్లాడి ప్రజలను మభ్య పెడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే మాటలు బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మే పరిస్థిలో ప్రజలు లేరని ఎమ్మెల్యే దొంతి అన్నారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు, మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు, సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డివి కృష్ణ ఆశయాలను కొనసాగిస్తాం.

**తల్లాడ/జూన్27(జర్నలిస్ట్ వార్త):**
విప్లవ ఉద్యమానికి వన్నెతెచ్చిన నాయకుడు , ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు నేత,ప్రజాపంథా పోరాటాలకు పునాది వేసిన ఉద్యమ నిర్మాణకర్త కామ్రేడ్ దుర్గంపూడి వెంకట కృష్ణ(డి.వి.కె) మూడవ వర్ధంతి సందర్భంగా శుక్రవారం తల్లాడ పట్టణ కేంద్రంలో టి యు సి ఐ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియామాట్లాడుతూలి తను చిన్నతనంలోనే ఉద్యమం వైపు ఆకర్షితులై అంచలంచెలుగా ఎదుగుతూ ప్రభుత్వ కార్మిక శాఖ అధికారి గా ఉన్నప్పటికీ వారి ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమాలవైపు డివి కృష్ణ నడిచాడు అన్నారు. కార్మిక సంఘం స్థాపించి అనేక మంది నాయకులను విప్లవం వైపు నడిపాడు అన్నారు. బీడీ కార్మికుల అభ్యున్నతి కోసం, జీవన భృతి కోసం పోరాటం చేశాడు అన్నారు. తాను నమ్మిన రాజకీయ సైద్ధాంతిక విషయాల మీద ఏనాడు ఊగిసలాడకుండా చివరిదాకా నిలబడ్డాడు అని గుర్తు చేశారు. అదేవిధంగా పార్టీలోని విధానాలను వ్యతిరేకిస్తూ నిర్మాణంలో మార్పులు అవసరమని 2022 ఫిబ్రవరిలో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా పార్టీని నెలకొల్పి అదే సంవత్సరంలో అన్న అమరుడయ్యారు అని తెలిపారు.టి యు సి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శ.డి.




శ్రీనివాసరావు మాట్లాడుతూ టి యు సి ఐ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు కామ్రేడ్ డివి కృష్ణ గారి మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటు అన్నారుమనదేశంలో మతోన్మాదం పెచ్చరెల్లి బిజెపి,ఆర్ఎస్ఎస్ శక్తులు రెచ్చగొడుతూ పౌరహక్కులను, దేశ బహుళతత్వాన్ని చిదిమివేస్తూ ఫాసిజం మార్గంలో నడక సాగిస్తున్నది అన్నారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు అప్పగిస్తూ సామాన్య ప్రజలపై మారణహోమాన్ని, నిర్బంధకాండను ప్రయోగిస్తుంది అన్నారు.సమానత్వం కోసం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వాల కోసం, హక్కుల కోసం,అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుతూ సోషలిస్టు సమాజాన్ని సాధించడమే మనం డివి కృష్ణ అన్నకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు పటాన్ నాగుల మీరా నాయకులు సిహెచ్ రాఘవ నారాయణ వెంకన్న బడే మియా యూసుఫ్ రాఘవ రామకృష్ణ వెంకటేశ్వర్లు రమణ తదితరులు పాల్గొన్నారు.

## కోల్‌కతాలో మరో దారుణ ఘటన
# లా విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

కోల్‌కతా,జూన్27(ఆర్ఎన్ఎ):
మెడికల్ విద్యార్థిని హత్యాచాగర ఘటన మరువక ముందే కోల్‌కతాలో మరో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. ఓ లా విద్యార్థినిపై కళాశాల ప్రాంగణంలోనే సామూహిక అత్యాచారం జరిగింది. ఇటీవల ఇదే రాష్ట్రంలో ఓ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేసిన సంగతి తెలిసిందే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కస్బాలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 25 రాత్రి ఓ విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటిరోజు దీనిపై కేసు నమోదవడంతో.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు సిబ్బంది



కాగా మరొకరు పూర్వ విద్యార్థి అని గుర్తించారు. బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై భాజపా నేత అమిత్ మాలవీయా స్పందించారు. ఈ దారుణాన్ని ఖండించిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఘోరం. లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగింది. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయ మేమంటే.. టీఎంసీ పార్టీకి చెందిన ఓ సభ్యుడు కూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్జీకర్ భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సీఎం మమతా బెనర్జీ పాలనలో ఇక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయింది. అత్యాచారం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు భాజపా అండగా ఉంటుంది. ప్రతి నిందితుడికి శిక్ష పడేవరకు ఊరుకోం' అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# గిరిజనులు సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి



**పర్వతగిరి/జూన్27(జర్నలిస్ట్ వార్త):**గిరిజనులు సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ఎంపీడీవో శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో డి ఎ జె జి యు ఏ దర్తి అబ -జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పై అవగాహనా మరియు ప్రయోజన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమములో గిరిజన కుటుంబాలు 100శాంతం సంక్షేమ పథకాలు వినియోగించుకోవలసినదిగా సూచించానైనది. ఈ కార్యక్రమంలో తెహశీల్ దారు వెంకటస్వామి, మండల పంచాయత్ అధికారి శేషు, పీహెచ్ మెడికల్ ఆఫీసర్ ఉదయ్,ఐసీడ్స్ సూపర్వైజర్ ,ఏ పి వో ఈ జి ఎస్ సుశీల్, ఏపీఎం కృష్ణమూర్తి , మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ క్యాంటీన్...బిఆర్ఎస్ పథకమా ?

### ఇప్పడు ఇందిర పేరును పెట్టడంలో ఆంతర్యం కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు

హైదరాబాద్,:: ప్రజలకు ఏం చేస్తే మేలు జరుగుతుందో అన్న ఆలోచన మాని పేర్లను మార్చే పనిలో పాలకులు పడ్డారు. గతంలో ఎపిలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును వైఎస్ రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీ జగన్ మార్చారు. కడను వైఎస్ఆర్‌గా మార్చారు. ఇప్పుడు తెలంగాణలో అవసరం లేకున్నా కొన్న పేర్లు మార్చడంపై ప్రజలు ఛీదరించుకుంటున్నారు. హైదరాబాద్ నగరంలోని రూ.5 అన్నపూర్ణ భోజన కేంద్రాలకు త్వరలోనే కొత్త రూపు రాబోతోంది. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇటీవల తీసుకున్న కీలక నిర్ణయం మేరకు, ఇవి ఇకపై 'ఇందిరా క్యాంటీన్లు'గా పిలుస్తారు. అన్నపూర్ణ అన్నది ఎంతోమంచి పేరు. దీనిని తొలగించి ఇందిర అని తగిలించడం బుద్ది తక్కువ పని తప్ప మరోటి కాదు. ఇలా మర్చామని ఎవరూ కోరలేదు. కెబిఆర్ పార్క పేరును మార్చాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. దానిని పట్టించుకోలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమయంలో ఈ భోజన కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి 'అన్నపూర్ణ' పేరుతో ప్రజలకు వినియోగంలో ఉన్నాయి. అప్పుడున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కేంద్రాల సంఖ్యను విస్తరించినప్పటికీ, పేరును మాత్రం మార్పు చేయలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, ఈ కేంద్రాలకు ఇందిరా గాంధీ పేరిట 'ఇందిరా క్యాంటీన్లు'గా పునర్నామకరణ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం మధ్యాహ్న భోజనానికి మాత్రమే ఈ కేంద్రాలు సేవలందిస్తున్నాయి. త్వరలోనే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను కూడా రూ.5కే అందించేలా చర్యలు చేపడుతున్నారు. భోజన కేంద్రాల మెనూనూ తిరిగి డిజైన్ చేస్తున్నారు. ప్రతి ప్లేట్‌లో 400 గ్రాముల అన్నం, 120 గ్రాముల సాంబార్, 100 గ్రాముల కూరగాయ కూర, 15 గ్రాముల ఊరగాయను సమతుల్యంగా చేర్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.
ఇకపై ఈ కేంద్రాలను తాత్కాలిక షెడ్‌ల నుంచి శాశ్వత కట్టడాలుగా మార్చే పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం చాలా కేంద్రాలు తుప్పుపట్టిన షెడ్‌ల్లో, శిథిలావస్థలో ఉన్న గదుల్లో నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఒక కమిటీని ఏర్పాటు చేసి నివేదిక తీసుకుంది. అందులో పేర్కొన్న సూచనల ఆధారంగా పునః నిర్మాణ చర్యలు చేపట్టనున్నారు. భవిష్యత్తులో కొత్త క్యాంటీన్లను కూడా ప్రారంభించాలన్న ఆలోచనతో ఉంది. ఇప్పటివరకు ఈ అన్నపూర్ణ కేంద్రాల ద్వారా దాదాపు 10 కోట్ల భోజనాలు పేదలకు అందించినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఆకలితో ఉన్న ప్రజలకు ఈ క్యాంటీన్లు పెద్ద ఆశ్రయంగా నిలిచినట్లు గుర్తు చేశారు. అయితే హఠాత్తుగా పేరు మార్చాలన్న తీరు మాత్రం విమర్శలకు గురవుతోంది. ఇదో పనికిమాలిన చర్యగానే అందరూ ఖండించాలి.

## గ్రామ పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టులు




**పర్వతగిరి/జూన్27(జర్నలిస్ట్ వార్త):**మండలం లోని కారోబార్ లని, బిల్ కలెక్టర్ల, ట్రాక్టర్ డ్రైవర్లని, ఎలక్ట్రిషన్లని, పంప్ ఆపరేటర్లని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఎంపీడబ్ల్ విధానాన్ని రద్దు చేయాలని శుక్రవారం చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాలో పాల్గొనవానికి వెళ్లకుండా కార్మికుల ను ముందస్తు గా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఉద్యోగ భద్రత, గ్రామ పంచాయతీ లో వెట్టి చాకిరీ చేస్తున్నా ప్రభుత్వం మమ్ములను పర్మినెంట్ చేయుట లేదని మా యొక్క హక్కుల గురించి చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం వెళ్తున్న సందర్భం లో తెల్లవారు జామున పోలీస్ డిపార్ట్ మెంట్ వారు అరెస్ట్ చేసి స్టేషన్ కి తరలించారని అన్నారు. అరెస్ట్ అయినవారు కారోబార్ కరుణాకర్ డ్రైవర్ ప్రభాకర్ రజిని బాబు మహేందర్ రాజు లు ఉన్నారు

## కొత్తపల్లి లక్ష్మికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ/జూన్27(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి రాములు భార్య కొత్తపల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందారు శుక్రవారం ఆమె దశదినకర్మ కావడంతో దశదినకర్మకు అన్నారుగూడెం మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు మాజీ ఎంపిటిసి జోసఫ్ హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాములు కుటుంబ సభ్యులకు అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో నాయకులు ఎల్లంకి వెంకటయ్య, మాజీ వార్డ్ నెంబర్ గొడ్ల వెంకటరత్నం జర్నలిస్ట్ విజయ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గొడ్ల రాకేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మణ్, కొత్తపల్లి రాములు, కొత్తపల్లి నరసింహారావు, కుటుంబ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు మెరుగైన సేవలందించాలి

### - వేలేరు లో గ్రోమోర్ కేంద్రం ప్రారంభం





**వేలేరు/జూన్ 27(జర్నలిస్ట్ వార్త):**గ్రోమోర్' కేంద్రం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని వేలేరు మండల వ్యవసాయఅధికారి కవిత సూచించారు. హనుమకొండ వేలేరు మండల కేంద్రంలో శుక్రవారం నూతన గ్రోమోర్ కేంద్రాన్ని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. ఆనంతరం గ్రోమోర్ కేంద్రం సేవలను రైతులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు గ్రోమోర్ కంపెనీ ద్వారా నాణ్యమైన ఎరువులను, విత్తనాలను అందిస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వేలేరు మండల ప్రజలకు గ్రోమోర్ కేంద్రం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజశేఖర్,గ్రోమోర్ కంపెనీ ఏరియా మేనేజర్ శరత్ బాబు, ధర్మసాగర్ కేంద్రం మేనేజర్ రాజిరెడ్డి, వేలేరు మేనేజర్ రజనీకుమార్, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి,జుర్రు సంపత్ గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మరో ఫ్లైఓవర్..

## ప్రారంభానికి ముందే కేటీఆర్ ఆసక్తికర ట్వీట్

**శనివారం గచ్చిబౌలి-కొండాపూర్ ఫ్లైఓవర్ ప్రారంభం**
**ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**ఫ్లైఓవర్‌కు కాంగ్రెస్ నేత పీజేఆర్ పేరు ఖరారు**
**ఇది తమ ప్రభుత్వ ఘనతేనన్న మాజీ మంత్రి కేటీఆర్**
**ఎస్ఆర్డీపీ కింద 36 ఫ్లైఓవర్లు మేమే కట్టామన్న కేటీఆర్**
**మిగిలినవి పూర్తి చేయాలంటూ కాంగ్రెస్‌పై సెటైర్లు**



హైదరాబాద్ నగరవాసులకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం కలిగించేందుకు మరో కీలక ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన ఈ మల్టీ లెవెల్ ఫ్లైఓవర్‌ను శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అయితే ఈ ప్రారంభోత్సవానికి ఒక రోజు ముందు, ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఫ్లైఓవర్ నిర్మాణం క్రెడిట్ తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూనే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.
శనివారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్న ఈ ఫ్లైఓవర్‌కు, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత పి. జనార్ధన్ రెడ్డి గౌరవార్థం "పీజేఆర్ ఫ్లైఓవర్"గా నామకరణం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ ఫ్లైఓవర్ ప్రారంభంపై కేటీఆర్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్డీపీ) కింద నిర్మించిన మరో కీలక ప్రాజెక్టు అందుబాటులోకి రావడం గర్వంగా, సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ పౌరుల తరఫున మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## ఎందరో ఉన్నత విద్యావంతులను తయారు చేసి..

## చివరకు శిథిలావస్థలో ఉన్న

## శ్రీ బండి శోభనచలం జూనియర్ కళాశాల







**సత్తుపల్లి/జూన్ 27(జర్నలిస్ట్ వార్త):**
ఇది ఎక్కడో అడవుల్లో బ్రిటిష్ కాలం నాడు వాడి వదిలేయడం వల్ల శిథిలావస్థకు చేరిన భవనం కాదు.ఎందరో వ్యాపారవేత్తలకు, రాజకీయ నాయకులకు, సంఘ సేవకులకు, ప్రభుత్వ ఉద్యోగులకు 10 పదవ తరగతి తర్వాత పాఠాలు చెప్పిన కళాశాల. ఎన్నో తీపి జ్ఞాపకాలను మరెందరో విద్యార్థుల లక్ష్యసాధనకు అంకురార్పణ జరిగిన ప్రదేశం ఇది. కానీ ఎందుకో ఏమో, ఎవరికీ పట్టనట్టుగా వదిలేసిన ఈ కళాశాల నేడు ఆసరా కోసం ఎదురుచూస్తుంది. ఈ కళాశాలలోని సిబ్బంది తమ సాయ శక్తుల ప్రయత్నం చేసి విద్యార్థులను చేర్పించేందుకు కాలేజీ వరకు తీసుకురాగలుగుతున్నారు కానీ అక్కడ శిథిలావస్థకు చేరిన కాలేజీ రూములను చూసి ఈ క్లాస్ రూముల్లో కూర్చుని చదివితే చదివేమో గాని ప్రాణాలకు ప్రమాదం అని విద్యార్థుల తల్లిదండ్రులు వెను తిరుగుతున్న పరిస్థితులు చూడాల్సి వస్తుంది. ఇంత దీన స్థితిలో ఉన్న కళాశాల ఏదో కాదు మన బండి శోభనాచలం జూనియర్ కళాశాల సత్తుపల్లి.
వాస్తవంగా ప్రభుత్వం ఇలాంటి కళాశాల ల మీద దృష్టి పెట్టి వాటి అభివృద్ధి నిధులు కేటాయించాలని పలువురి అభిప్రాయం. ఎంతోమంది నిరుపేద విద్యార్థులు ప్రైవేట్ కాలేజీ లలో ఫీజ్ లు కట్టలేక చదువు మీద కోరిక ఉండి ఆర్థిక స్థోమత లేని వారు ఉన్నారు. వారికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్న తరుణం లో ప్రభుత్వ కళాశాలలు శిథిలావస్థలో ఉంటే వారు భయానక వాతావరణం లో ఎలా చదవగలుగుతారు కనుక శిథిలావస్థలో ఉన్న కళాశాలల స్థానం లో నూతన భవంతులు నిర్మించినట్లయితే వారి చదువు కొనసాగుతుంది మరల ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలు పెరిగే అవకాశం ఉంది.కనుక ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ఈ వైపుగా దృష్టి పెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.వాస్తవంగా సత్తుపల్లి పట్టణం లో సింగరేణి సంస్థ ఉంది కనుక వారి ద్వారా అవకాశం అంటే కళాశాల అభివృద్ధి కి కొంత నిధులు మంజూరు చేపించి కాలేజీ పాడైన వాటి స్థానం లో కొత్తవి నిర్మించి కళాశాల పునర్వైభవం తెస్తారని ప్రజల కోరిక. కానీ ఇంత దయనీయ స్థితిలో ఉన్న శ్రీ బండి శోభనాచలం జూనియర్ కాలేజీ శిథిలాలను తొలగించి పునర్నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం,విద్యావేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, పలువురు నాయకులు, ఈ కాలేజీ లో చదివి ఉన్నత స్థాయి లో ఉన్న వారు, అధికారులు ముందుకు రావాలని కళాశాల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని తద్వారా ప్రభుత్వ కాలేజీలలో అడ్మిషన్లు పెంచాలని కొరుచున్నారు. అలాగే మునుపటిలాగే ప్రభుత్వ కాలేజీల నుండి ఎంతోమంది మేధావులను దేశానికి అందించాలని అక్కడ సిబ్బంది పడరాని పాట్లు పడుతున్నారు. సింగరేణి నిధులు ను కొంత ఈ కళాశాలకు ఉపయిగించేలా చేసి కాలేజీ అభివృద్ధి చేయాలని తల్లి దండ్రులు భావన.ఇప్పటికైనా వివిధ శాఖలో ఉన్న, వ్యాపార వర్గాల్లో ఉన్న, రాజకీయపరంగా ఉన్న, ఉన్నత ఉద్యోగాల్లో ఉన్న ఇక్కడి పూర్వ విద్యార్థులు మళ్లీ కాలేజీకి పూర్వ వైభవం తెచ్చి నూతన కళాశాల నిర్మాణం జరిగే విధంగా పోరాటం,ప్రయత్నం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మంచి భవనం వసతుల కల్పన ఉంటే అడ్మిషన్ ఫుల్‌అయి నో అడ్మిషన్ బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి మళ్లీ తిరిగి రావాలని ఆశిస్తున్నారు.అధికారులకు, నాయకులకు విన్నపం ఎంతోమంది ఉన్నతి కి దోహదపడ్డ ఈ కళాశాల పునర్వైభవం కోసం తమ వంతు సహాయ సహకారాలు ఇచ్చి కళాశాల భవన నిర్మాణం, అభివృద్ధి కొరకు పాటుపడాలని ఆశిస్తున్నారు.

## వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టాన్ని ఉపయోగించుకోవాలి






### హ్యూమన్ రైట్స్ సొసైటీ

**కల్లూరు/జూన్27(జర్నలిస్ట్ వార్త):**
వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టాన్ని ఉపయోగించుకోవాలని హ్యూమన్ రైట్స్ సొసైటీ జాతీయ అధ్యక్షులు, లీగల్ అడ్వైజర్ ఐ. మహేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం కల్లూరు మండలం, ముగ్గు వెంకటాపురం గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి కి అనుబంధంగా నిర్వహిస్తున్న హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో హ్యూమన్ రైట్స్ సొసైటీ జాతీయ అధ్యక్షులు, లీగల్ అడ్వైజర్ ఐ. మహేంద్రనాథ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ మరియు పోషణ చట్టం-2007 ను సద్వినియోగం చేసుకోవాలని వృద్దులను కోరారు,పిల్లలు తల్లిదండ్రులను పోషించకుండా, ఆరోగ్య పరిస్థితి ని అశ్రద్ధ చేసినట్లయితే ఈ చట్టం మీకు రక్షణ కల్పిస్తుందని సూచించారు.అనంతరం సంస్థ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూవృద్దులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని హ్యూమన్ రైట్స్ సొసైటీ ద్వారా నిర్వహించడం జరుగుతుందని, గతంలో గన్నవరం, కలకొడిమ తదితర గ్రామాలలో వృద్దులకు మధ్యాహ్నం భోజనాన్ని అందిందిస్తున్న విషయం తెలిసిందేనని అన్నారు.ఈ కార్యక్రమం లో పేద వృద్దులకు, ఒంటరిగా జీవిస్తున్న వృద్దులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుచు మంచానికే పరిమితమైన వృద్దులకు మధ్యాహ్న భోజనాన్ని వారంలో ఒక రోజు అందిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు కొనసాగాలని ఆశిస్తున్నాము అందుకు ప్రతి ఒక్కరూ దాతలు గా ముందుకు రావాలని బహుజన అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం కోరారు. ఈ సందర్భంగా బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఆదూరి మణి మాట్లాడుతూ భవిష్యత్ లో నడవలేని వృద్దులకు వారి ఇంటికే భోజనాన్ని క్యారేజ్ లను ఏర్పాటు చేసి పంపడం జరుగుతుందని అన్నారు.హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగుల వెంకటేశ్వరరావు, రాష్ట్ర కన్వీనర్ కువ్వారపు విజయరావు,తల్లాడ మండల అధ్యక్షులు ఆదూరి బాబురావు లు మాట్లాడుతూ మా సొంత పనులు మేము చేసుకొంటూ కొంత సమయాన్ని వృద్దులకు ఆహారాన్ని పెట్టుటకు కావాల్సిన నిధులను మేమే మా సొంత ఖర్చులతో నిర్వహిస్తూ,మరికొందరి దాతల నుండి విరాళాలు సేకరించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అనంతరం వృద్దులకు నాణ్యమైన, రుచికరమైన పదార్దాలతో భోజనాన్ని అందించారు.

## సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం

### కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి -సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్,జూన్27(ఆర్ఎన్ఎ):
కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగునీటి రంగం సంక్షోభంలోకి వెళ్తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ధ్వజమెత్తారు. బనకచర్లపై పీపీటీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. డైవర్షన్ కోసమే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని మండిపడ్డారు. 2016 ఎజెండా మినిట్స్‌పై రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రా కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని.. తెలంగాణకు ఆమోదయోగ్యం లేకుంటే ఒప్పుకునేది లేదని 2016 మీటింగ్‌లో ఆయన చెప్పారని గుర్తుచేశారు. బనకచర్లపై కేంద్ర జలశక్తి మీటింగ్‌లో ప్రభుత్వం తెలంగాణ వాదనను గట్టిగా వినిపించాలని డిమాండ్ చేశారు. విషయం లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి బూతులు ఎత్తుకున్నారని వ్యాఖ్యలు చేశారు. బేసిన్‌కు బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ఎంపీల



మీటింగ్ ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పోరేషన్ ఏర్పడలేదని, టెండర్లు పిలివలేదని చెప్పుకొచ్చారు.చేతులు కాలినాక.. ఆకులు పట్టుకున్న చందంగా బీజేపీ తీరుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే బనకచర్లను ఆపేలా.. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.మంజీర డ్యాం ఆప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌ల్లో పగులు వచ్చాయి. పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయి. ఇవేవి ఎన్డీఎస్ఏకు కనిపించవు, వినిపించవు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. మేడిగడ్డలో 85 పియ్యర్స్ ఉంటే అందులో ఒక పియ్యర్ కుంగిపోతే మొత్తం ప్రాజెక్టే కుప్ప కూలిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, ఏడాదిన్నరలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు.. కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉంది రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు.
ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే కొత్తగా ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని చెప్పి, ఆరు వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాధించిన తెలంగాణలో మళ్లా నీళ్ల కోసం, నిధుల కోసం, నియామకాల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి తెచ్చావు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి! ఇప్పటికైనా కళ్లు తెరువు. తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని నీ రాజకీయ అజెండాలకు బలి చేయకు. మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ఇకనైనా ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టు. తెలంగాణ ప్రజలు నీ రోత మాటలతో పాటు, నీ చేతగాని తనాన్ని గమనిస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అకాడమీలో కమల్, ఆయుష్మాన్‌లకు చోటు



ప్రపంచ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అకాడమీలో భారతీయ నటులకు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ నటుడు కమల్ హాసన్‌తో పాటు బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానాకు అకాడమీలో సభ్యులుగా చేరాలంటూ ఆహ్వానం అందింది. ఈ మేరకు 'ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్' తాజాగా విడుదల చేసిన కొత్త సభ్యుల జాబితాలో వీరి పేర్లు ఉన్నాయి.

ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి మొత్తం 534 మంది ప్రతిభావంతులను ఆహ్వానించినట్లు అకాడమీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ జాబితాలో భారత్ నుంచి కమల్ హాసన్, ఆయుష్మాన్ ఖురానాలతో పాటు కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సత్తా చాటిన దర్శకురాలు పాయల్ కపాడియా, ఫ్యాషన్ డిజైనర్ మాక్సిమా బసు కూడా స్థానం సంపాదించారు. అకాడమీలో సభ్యత్వం పొందిన వీరందరికీ ఆస్కార్ అవార్డుల ఎంపిక ప్రక్రియలో ఓటు హక్కు లభిస్తుంది. నామినేషన్ల దశ నుంచి తుది విజేతలను ప్రకటించే వరకు జరిగే ఓటింగ్‌లో వీరు పాలుపంచుకుంటారు. ఈ ఏడాది ఆహ్వానం పొందిన 534 మందిలో నటీనటులు, దర్శకులతో పాటు మొత్తం 19 విభిన్న విభాగాలకు చెందిన సాంకేతిక నిపుణులు, నిర్మాతలు ఉన్నారని అకాడమీ వివరించింది. అంతేకాకుండా కొత్తగా చేరిన సభ్యుల్లో 41 శాతం మహిళలు ఉండటం గమనార్హం. ఇది అకాడమీలో వైవిధ్యాన్ని పెంచే దిశగా తీసుకుంటున్న చర్యల్లో భాగమని తెలుస్తోంది. ప్రపంచ సినిమాకు చెందిన అత్యుత్తమ ప్రతిభావంతులను అకాడమీలోకి స్వాగతించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఇక, వచ్చే ఏడాది ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం మార్చి 15న జరగనుంది. దీనికి సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ జనవరి 12 నుంచి 16 వరకు కొనసాగుతుంది. నామినేషన్ల పరిశీలన అనంతరం తుది జాబితాను జనవరి 22న అధికారికంగా ప్రకటిస్తారు.

# భాగ్యం మాస్ రాంపేజ్ ..!



టాలీవుడ్ లో కాస్త టాలెంట్ ఉన్న హీరోయిన్ వస్తే చాలు ఆమెకు వరుస అవకాశాలు ఇస్తూ ఎంకరేజ్ చేస్తారు. అయితే ఇది అందరికీ జరుగుతుందా అంటే అలా కాదు. కొందరికి అది కూడా లక్ ఉన్న వారికి మాత్రమే అలా జరుగుతుంది. ప్రస్తుతం అలాంటి లక్కీ గాళ్ గా క్రేజీ ఛాన్స్ అందుకుంటుంది భాగ్య శ్రీ బోర్స్. మాస్ మహారాజ్ రవితేజతో మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ. హరీష్ శంకర్ ఇంట్రడ్యూస్ చేసే హీరోయిన్స్ కి అదేంటో బాగా కలిసి వస్తుంది. ఈ క్రమంలో మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా కూడా భాగ్యానికి వరుస ఆఫర్లు వస్తున్నాయి.ప్రస్తుతం అమ్మడు కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా, కాంతా సినిమాలు చేస్తుంది. ఈ సినిమాల్లో ఏ ఒక్కటి బ్లాక్ బస్టర్ పడ్డా అమ్మడిని ఆపడం ఎవరి వల్లా కాదు. ఇది చాలదు అన్నట్టుగా మరికొన్ని సినిమాలు వచ్చి యాడ్ అవుతున్నాయి. భాగ్య శ్రీ ఖాతాలో లేటెస్ట్ గా అక్కినేని అఖిల్ లెనిన్ కూడా వచ్చి చేరిందని టాక్. శ్రీలీల చేయాల్సిన ఆ సినిమా కాస్త ఆమెకు డేట్స్ అడ్జెస్ట్ అవ్వట్లేదని ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ కాగా ఆ ఛాన్స్ భాగ్య శ్రీ కొట్టేసింది. ఆల్రెడీ సితార బ్యానర్ లో కింగ్ డం చేస్తున్న భాగ్య శ్రీ పనిలో పనిగా మరో ఆఫర్ అందుకుంది. తెలుగులో ఒకే ఒక్క సినిమా అది కూడా ఫ్లాప్ అయిన కూడా భాగ్య శ్రీకి బంపర్ ఆఫర్లు.. చెప్పాలంటే ఒక దానికి మించి మరొక ఆఫర్ అన్నట్టుగా వస్తున్నాయి. అఖిల్ లెనిన్ ఛాన్స్ అయితే ఆమెకు నిజంగానే లక్కీ అనిపించేలా చేసింది. భాగ్య శ్రీ పర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. మిస్టర్ బచ్చన్ లో తన గ్లామర్ ట్రీట్ తో ఆడియన్స్ ని అలరించింది. అంతేకాదు ఆఫ్ స్క్రీన్ కూడా చాలా యాక్టివ్ గా కనిపించింది. అదే అమ్మడికి అవకాశాలు తెచ్చేలా చేస్తుంది. కింగ్ డం సినిమా నుంచి వచ్చిన సాంగ్ తో యూత్ ఆడియన్స్ కి దగ్గరైంది భాగ్య శ్రీ. చూస్తుంటే అమ్మడు టాలీవుడ్ లో కొన్నాళ్లు తన హవా కొనసాగించేలా ఉందనిపిస్తుంది. ఇక రిలీజ్ ల విషయానికి వస్తే భాగ్య శ్రీ నటించిన కింగ్ డమ్ నెక్స్ట్ మంత్ రిలీజ్ అవుతుంది. ఆంధ్రా కింగ్ తాలూకా కూడా త్వరలో రిలీజ్ అవబోతుంది. ఈ రెండు సినిమాలు హిట్లు పడితే మాత్రం భాగ్య శ్రీ రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

# బిగ్‌బాస్ 9 వచ్చేస్తోంది..

## 'ఈసారి చదరంగం కాదు రణరంగమే' అంటున్న నాగ్!




తెలుగు టెలివిజన్ ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న రియాలిటీ షో 'బిగ్‌బాస్' కొత్త సీజన్‌పై అధికారిక ప్రకటన వెలువడింది. బిగ్‌బాస్ తెలుగు సీజన్ 9 త్వరలో ప్రారంభం కానుందని నిర్వాహకులు తాజాగా ప్రకటించారు. ఈ షోకు హోస్ట్‌గా కింగ్ అక్కినేని నాగార్జున వ్యవహరించనుండగా, "ఈ సారి చదరంగం కాదు.. రణరంగమే" అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో సరికొత్త ప్రోమోను విడుదల చేశారు. బిగ్‌బాస్ షోకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా కొత్త సీజన్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి నిరీక్షణకు తెరదించుతూ నిర్వాహకులు సీజన్ 9కి సంబంధించిన మొదటి అప్‌డేట్‌ను వీడియో రూపంలో పంచుకున్నారు. ఈ ప్రోమోలో వ్యాఖ్యాత నాగార్జున కనిపించి, రాబోయే సీజన్ మరింత వాడివేడిగా, ఉత్కంఠభరితంగా ఉండబోతోందని సంకేతాలిచ్చారు. గత సీజన్ల మాదిరిగా కాకుండా ఈసారి పోటీ మరింత తీవ్రంగా ఉండనుందని "చదరంగం కాదు.. రణరంగమే" అనే ట్యాగ్‌లైన్ స్పష్టం చేస్తోంది. వ్యూహాలు, ఎత్తుగడలతో సాగే ఆటలా కాకుండా, నిజమైన పోరాట క్షేత్రాన్ని తలపించేలా ఈ సీజన్ ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ ప్రకటనతో షోపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. హోస్ట్‌గా నాగార్జున కొనసాగడం ఈ షోకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. తనదైన శైలిలో కంటెస్టెంట్లతో వ్యవహరిస్తూ, వీకెండ్ ఎపిసోడ్లను రక్తి కట్టించడంలో ఆయన విజయం సాధించారు. మరోసారి ఆయన హోస్టింగ్‌లో బిగ్‌బాస్ హౌస్‌లో ఎలాంటి డ్రామా, వినోదం పండనుందోనని ప్రేక్షకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రోమో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, కంటెస్టెంట్లు ఎవరనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. బిగ్‌బాస్ సీజన్ 9 ప్రారంభ తేదీని ఇంకా అధికారికంగా ప్రకటించనప్పటికీ, ప్రోమో విడుదలతో షో సందడి మొదలైంది. త్వరలోనే షోకు సంబంధించిన మరిన్ని వివరాలు, కంటెస్టెంట్ల జాబితా వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈసారి 'రణరంగం'లో ఎవరు నిలుస్తారు, ఎవరు గెలుస్తారనేది చూడాలి



# 'కన్నప్ప' మరో లెవెల్

మంచు విష్ణు హీరోగా, ఆయన తండ్రి మోహన్ బాబు నిర్మాణంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన 'కన్నప్ప' చిత్రం పాన్-ఇండియా స్థాయిలో ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాను తాజాగా మంచు విష్ణు సోదరుడు మంచు మనోజ్ వీక్షించారు. అనంతరం ఆయన ఈ చిత్రంపై చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. కుటుంబ విభేదాలను పక్కనపెట్టి మనోజ్ తన అన్న సినిమాను వీక్షించడం విశేషం. హైదరాబాద్‌లోని ఐమ్యాక్స్ థియేటర్‌లో అభిమానుల సమక్షంలో 'కన్నప్ప' సినిమా చూసిన అనంతరం మనోజ్ మీడియాతో మాట్లాడారు. సినిమా చాలా బాగుందని కొనియాడారు. ముఖ్యంగా సినిమాలో ప్రభాస్ నటన గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రభాస్ ఎంట్రీ ఇచ్చిన తర్వాత సినిమా మరో లెవెల్‌కు వెళుతుంది. చివరి 20 నిమిషాలు అదిరిపోయింది. క్లైమాక్స్‌లో నటీనటులు ఇంత గొప్పగా నటిస్తారని కలలో కూడా ఊహించలేదు. సినిమాలో ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారు. ప్రభాస్ యాక్టింగ్ అదిరింది. అన్న కూడా ఇంత బాగా చేస్తారని అస్సలు ఊహించలేదు. ఈ సినిమా ఘన విజయాన్ని అందుకోవాలని ప్రార్థిస్తున్నా" అని మనోజ్ అన్నారు.

# యోధురాలిగా రష్మిక సరికొత్త అవతారం..

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన కెరీర్‌లో వేగం పెంచారు. ఇటీవలే 'కుబేర' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఈ అందాల భామ, ఇప్పుడు మరో ఆసక్తికరమైన పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే పేరుతో తెరకెక్కనున్న ఈ సినిమాలో రష్మిక మునుపెన్నడూ కనిపించని సరికొత్త పాత్రలో దర్శనమివ్వనున్నారు. ఈ మేరకు విడుదల చేసిన టైటిల్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఈ చిత్రానికి రవీంద్ర పూలే దర్శకత్వం వహించనుండగా, అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. తెలుగుతో పాటు మరో నాలుగు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో 'మైసా' విడుదల కానుంది. చిత్ర బృందం విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో రష్మిక యోధురాలిగా, అత్యంత భయంకరమైన అవతారంలో కనిపించారు. "ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి" అనే శక్తివంతమైన వ్యాఖ్యను పోస్టర్‌కు జోడించి మేకర్స్ సినిమాపై అంచనాలను పెంచారు. ఈ కొత్త ప్రాజెక్ట్ గురించి రష్మిక స్పందిస్తూ... "నేను ఎప్పుడూ కొత్తదనం, వైవిధ్యం ఉన్న కథలకే ప్రాధాన్యత ఇస్తాను. 'మైసా' అలాంటి చిత్రమే. ఇది నేను ఇంతకు ముందెన్నడూ చేయని పాత్ర, అడుగుపెట్టని ప్రపంచం. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే" అని ఆమె తెలిపారు.

